ప్రజాశక్తి

గురువారం 4 డిసెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం

నేడు విద్యాసంస్థల బంద్

విద్యార్థి సంఘాల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా విద్యారంగాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తూ.. విద్యార్థి సంఘాలు గురువారం జిల్లావ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. జిల్లాకు కేటాయించిన మార్కాపురం మెడికల్ కాలేజీని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నిర్మించాలని, అలాగే జిల్లా యూనివర్సిటీ, ట్రిపుల్‌ఐటీ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విద్యార్థులపై భారంగా మారుతున్న పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, అర్హులైన వారందరికీ 'తల్లికి వందనం' వర్తింపజేయాలని నేతలు పేర్కొన్నారు. హాస్టళ్ల పరిస్థితిని పరిగణలోకి తీసుకుని మెస్ ఛార్జీలను పెంచి సరైన సౌకర్యాలు కల్పించాలని, తదితర సమస్యలతో పాటు మొత్తం 10 ప్రధాన డిమాండ్లతో బంద్ చేపడుతున్నాయి. విద్యారంగాన్ని కాపాడటం కోసం, విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు, ప్రజలు, విద్యార్థి సమాజం అందరూ సహకరించాలని ఎస్ఎఫ్ఐ నేత సిహెచ్.వినోద్, పీడీఎస్‌యూ నాయకుడు ఎల్ రాజశేఖర్, జేఏసీ నాయకుడు జగదీష్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బంద్ తప్పని పరిస్థితి ఏర్పడిందని, పరిష్కారం వచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ముసి నదికి సాగర్ నీరు, పాలేరుకు వెలిగొండ జలాలు కేటాయింపు
- హాస్టళ్ల రూపురేఖలు మారేలా మరమ్మతులు..కొత్త భవనాలు
- 'ప్రజాశక్తి'తో మంత్రి డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి

5లో

వికలాంగులను ప్రోత్సహించేందుకు చర్యలు

- సమగ్ర సంక్షేమ హాస్టల్ ఏర్పాటుకు ప్రణాళిక
- వికలాంగుల కోసం లిఫ్ట్, మరుగుదొడ్లు ఏర్పాటు
- కలెక్టర్ పి.రాజాబాబు

వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు, అధికారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని వికలాంగులను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వికలాంగులకు అవసరమైన అన్ని సౌకర్యాలనూ కల్పిస్తామన్నారు. జిల్లాలో అన్ని ▶ 2లో

వికలాంగులను ప్రోత్సహించేందుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ శాఖల్లో వికలాంగులకు నిబంధనల మేరకు ఉద్యోగ అవకాశాలు, పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు.

ప్రభుత్వం వికలాంగుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమా లను అమలు చేస్తోందని తెలిపారు. వికలాం గులకు నెలకు 6 వేల రూపాయల పెన్షన్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లాలో విక లాంగుల కోసం సమగ్ర సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కలెక్టరేట్ లో ఒక లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, వివిధ రకాల పనుల కోసం వచ్చే వికలాంగుల కోసం ప్రత్యేకమైన మరుగు దొడ్లు నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. వికలాంగుల కోసం స్వచ్ఛంద సంస్థలు బాగా పని చేస్తున్నా యన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల స్వయం సహాయక సంఘాలు బలోపే తం చేయడం, వారి ఆర్థిక అభివృద్ధి కోసం కృప స్వచ్ఛంద సంస్థతో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ డైరెక్టర్ ఎంఒయు(మెమోరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్) కుదుర్చుకున్నారు. అనంతరం వికలాంగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, లోక్ ఆదాలత్ జడ్జి ఎస్.కె ఇబ్రహీం షరీఫ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, వికలాంగులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ సువార్త, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైసిపి నాయకులూ.. వక్రబుద్ధి మార్చుకోండి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

వైసీపీ నాయకులు తమ వక్రబుద్ధి మార్చుకోవాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీలో ఏర్పాటు చేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వైసీపీ నాయకులు ప్రజల్లో కనుమరుగైపోతామన్న ఆలోచనతో సంబంధం లేని విషయాలను మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ఓర్చలేక, పాలనలో తప్పు పట్టడానికి ఏమీలేక, చిన్న విషయాన్ని పట్టుకొని వైసీపీ నాయకులు ఊగిసలాడటం ఎంతవరకు సమంజసమని ఎద్దేవా చేశారు. జిల్లా ప్రకటన చేసినందుకు వైసిపి నాయకులు చంద్రబాబు ఫోటో ఇంట్లో పెట్టుకుని పూజించుకోవాలన్నారు. పొదిలి పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి కొండ మర్రిపూడికి వెళ్లిపోయిందని 'పొదిలి కొండ సంరక్షణ సమితి' అంటూ కుహన వైసీపీ వాదులు నన్ను విమర్శిస్తున్నారని 2004–2009 మధ్యకాలంలోనే లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయానికి ట్రస్ట్ చైర్మన్‌గా పొదిలి మండలం వారు పనిచేశారని, మిగతా అన్ని సందర్భాల్లో వైసిపికి చెందిన నాయకులు మర్రిపూడి మండలానికి చెందిన వారిని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా నియమించిన మాట వాస్తవం కాదా? అప్పుడు ఈ పరిరక్షణ సమితి ఏమైందని ప్రశ్నించారు. ఏదైనా అభివద్ధి జరిగిందంటే అది తన హయాంలోనే అని నొక్కి చెప్పారు. ఈ ప్రెస్‌మీట్ లో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కంబాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ పొదిలి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆవులూరి కోటేశ్వరరావు దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించారు.

మహిళల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, దివ్యాంగుల అభివృద్ధికి కట్టుబడి ఉందని మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి శ్రీహరి అన్నారు. స్థానిక మెప్మా కార్యాలయం ఆవరణలో బుధవారం అంతర్జాతీయ దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శ్రీహరి మాట్లాడుతూ మహిళతోపాటు దివ్యాంగులు కూడా రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి మెప్మా కృషి చేస్తుందని పేర్కొన్నారు. అంగవైకల్యం శరీరానికే కానీ ఆలోచనకు కాదని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వికలాంగులకు కాట్రగడ్డ రమణయ్య దుప్పట్లు పంపిణీ చేశారు. వికలాంగులకు నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు యువ నాయకులు ఎడ్లపల్లి రామబ్రహ్మం బహుమతులు అందజేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య, చీమకుర్తి సొసైటీ చైర్మన్ పునాటి వెంకట్రావు, పట్టణ నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, గొల్లపూడి సుబ్బారావు, ఏ శేషయ్య పాల్గొన్నారు.

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No:93/2025

Between:

కడమతూరి విజయకుమారి ..... వాది

Vs

తిరుమల శెట్టి మారుతి కుమార్ ..... ప్రతివాది

To

తిరుమల శెట్టి మారుతి కుమార్ S/o కోటేశ్వరరావు, పాత విజయా స్టూడియో భవనం, అద్దంకి రోడ్డు, మేదరమెట్ల గ్రామం, కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా.

ప్రస్తుతం : మెడ్ ల్యాబ్ షాప్ నెంబర్ 13 N.R.T రోడ్డు, రామనగర్, అద్దంకి బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో మీరు ప్రతివాది అయి యున్నారు. మీకు నోటీసు జారీ చేయు నిమిత్తం పై దావా తేది:09-12-2025కి వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం 10.30గం:లకు మీరు స్వయంగా గానీ వకీల్ ద్వారా గానీ పై కోర్టు వారు ఎదుట హాజరై నీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి ఇట్లు

తేది:03-12-2025 **యర్రమోతు రమేష్‌బాబు**

వాది తరపు న్యాయవాది

అద్దంకి

రైతులు తలసరి ఆదాయాన్ని పెంచుకోవాలి: ఉగ్ర

ప్రజాశక్తి-కొండపి

ప్రభుత్వం వారు అందించే అన్ని రకాల పథకాలను వినియోగించుకొని రైతులు తమ తలసరి ఆదాయాన్ని పెంచుకోవాలని సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ నిర్మలకుమారి తెలిపారు. కొండపి మండలం పరిధిలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమానికి సంబంధించిన వర్క్ షాప్ మీద గ్రామ సభలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ పథకాలు అందేవిధంగా ప్రత్యామ్నాయ పంటల గురించి తెలియజేశారు. తెల్ల బర్లి పొగాకు సాగు చేసే రైతులు ఎవరైనా ఉంటే కంపెనీ వాళ్లతో ఒప్పందం ఉన్న వాళ్ళు మాత్రమే సాగు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమలో భాగంగా మండలంలోని ఆనకర్లపూడి గ్రామంలో మండల రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసులు, మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఆర్ రామాంజనేయులు ఏఈఓపి కుమార్, విఏఎలు వెంకటేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SPECIAL MAGISTRATE COURT :: NANDYAL

C.C.No. 1989/2022

Tadi Sankar Reddy, aged about 67 years, S/o. Sanjeeva Reddy, Hindu, Agriculturist, R/o. Kotha palle village, Nandyal Mandal, Kurnool District ....Complainant

-Vs-

Gollapalle Jaya Rami Reddy, aged about 67 years, S/o. Manchala Reddy, Hindu, Business, R/o, Gandhi Nagar, Podhili Road, beside RTO Office, Darsi Town, Prakasam District. ......Accused

ముద్దాయికి సమన్లు

పై నెంబరు కేసులో కంప్లైనెంటు, మీపైన 138 N.I. Act, క్రిమినల్ కేసు దాఖలు చేసియున్నాడు. పై కేసునందు ముద్దాయి అయిన మీకు కోర్టువారు, మీరున్న అడ్రస్సుకు ఎన్నిమార్లు నోటీసులు/సమన్లు పంపించినను, మీరు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుచున్నారు. కావున పై కేసు నందు మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట 29-12-2025 వ తేదీన ఉదయం గం.ఎ 10.30ని॥లకు మీరు హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కేసును మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది: 29-12-2025

ఇట్లు

తాతిరెడ్డి రామ గోపాల రెడ్డి

వాది తరపున అడ్వకేటు, నంద్యాల

Cell : 9440212642

వేలం నోటీసు

(OR-21, R-66 AND 64 CPC)

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP No : 19/2022

IN

ARC No : 32/2016

మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు, రిప్రజెంటెడ్ బై బ్రాంచ్ మేనేజర్ శ్రీ కె.నాగేశ్వరరావు. ... డి.హెచ్.ఆర్

మరియు

1.ఎ.వెంకట వినోద్ కుమార్ మరియు వగైరాలు .... జె.డి.ఆర్.లు

To

జె.డి.ఆర్-4

వేజండ్ల వెంకటేశ్వర్లుS/o. గంగయ్య R/o. ప్లాట్ నెంబర్ 20,పద్మ టవర్స్, సౌత్ బైపాస్ రోడ్, ఒంగోలు (Po) ప్రకాశం జిల్లా.

పై ఇ.పిలో డి.హెచ్.ఆర్ షెడ్యూలు దాఖలా ఆస్తిని జప్తుచేసి వేలం వేయమని కోరగా కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ 18-12-2025కి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30ని.లకు మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా కానిపైకోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల పైకోర్టు వారికి తెలుపు కోవలసినది. లేనియెడల మీపరోక్షమున తీర్మానించబడునని తెలుపుటమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది : 18-12-2025 ఇట్లు

కరవది రాఘవరావు,

డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,

ఒంగోలు

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) NANDYAL

OS.No.804/2021

Tadi Sankar Reddy, aged about 67 years, S/o. Sanjeeva Reddy, Hindu, Agriculturist, R/o. Kotha palle village, Nandyal Mandal, Kurnool District ....Plaintiff

-Vs-

Gollapalle Jaya Rami Reddy, aged about 67 years, S/o. Manchala Reddy, Hindu, Business, R/o, Gandhi Nagar, Podhili Road, beside RTO Office, Darsi Town, Prakasam District. .....Defendant

ప్రతివాదికి దావా సమన్లు

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన నీపైన, వారి దావాలో కనపరచిన ప్రామిసరీ నోటు మొత్తము వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నది. పై దావానందు కోర్టువారు ప్రతివాది అయినా నీకు, నీవున్న అడ్రస్సుకు దావా సమన్లు ఎన్నిమార్లు పంపించినను, నీవు ఉద్దేశ్య పూర్వకముగా తీసుకొనకుండా తప్పించుకొని తిరుగుతూ కనపడకుండా ఉన్నావు. కావున పై దావానందు నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల పై కోర్టువారి ఎదుట 30-12-2025 వ తేదీన ఉదయం గం॥ 10.30ని॥లకు హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల దావాను నీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

తేది: 30-12-2025

ఇట్లు

తాతిరెడ్డి రామ గోపాల రెడ్డి

వాది తరపున అడ్వకేటు, నంద్యాల

Cell : 9440212642

ప్రకటన

ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్ , గడియారం వారి వీధి నివాసి కామని ఆదినారాయణ భార్య అయిన కామని శేషమ్మగారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది:-

దిగువ షెడ్యూలు దాఖలా స్థలము కందుకూరు స.రి ఇలాకా కావుటూరు గ్రామ నివాసి అయిన బెల్లం వెంకయ్యగారి కుమారుడు బెల్లం కొండయ్య గారి దైయుండి ,వారు అమ్మదలచగా మా క్లయింట్ అయిన కామని శేషమ్మగారు 25.11.2025న బెల్లంకొండయ్యగారి నుండి విక్రయ ఖరారు అగ్రిమెంటు పొందియున్నారు. సదరు షెడ్యూలు స్థలమును బెల్లం కొండయ్య గారినుండి రిజిస్టరు విక్రయము 15-12-2025న పొందదలచి యున్నందున సదరు ఆస్థికి సంబంధించి ఎవరికైననూ ఎట్టి ఆక్షేపణలు ఉన్నానూ ఈలోపుగా తెలయజేయవలెను. అట్లు ఎటువంటి ఆక్షేపణలు సదరు తేదీలోపు రాని యడల షెడ్యూలు స్థలము నిర్వివాదమైన ఆస్థిగా భావించి మాక్లయింట్ తన పేరున రిజిస్టర్ విక్రయము పొందును. దరిమిలా వచ్చు ఆక్షేపణలకు మాక్లయింటును బద్ధపరచ జాలవు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా - ఒంగోలు స.రి ఇలాకా- ఒంగోలు మునిపిల్ కార్పొరేషన్ లో చేరిన ముక్తినూతల పాడు గ్రామ స. నెం. 192, లోని

ప్లాటు నెం : 56, ఖాళీ స్థలమునకు హద్దులు

తూర్పు :ప్లాటు నెంబరు 57 (ఈ దిశ 68 అ)

దక్షిణం : జాయింటు బజారు (ఈదిశ 35అ)

పడమర : ప్లాటు నెంబరు 55 (ఈదిశ 68 అ)

ఉత్తరం : ప్లాటు నెం.58 (ఈ దిశ 35అ.)

ఈ హద్దులలోని 33 గదుల 4 చదరపు అడుగుల ఖాళీ స్థలం.

ఇట్లు

N. శ్రీనివాస్ ప్రసాద్

C. శివ కుమార్

B. లక్ష్మీ నారాయణ

అడ్వకేట్స్,

PVR గర్ల్స్ హైస్కూల్ దగ్గర,

కోర్టు సెంటర్, ఒంగోలు.

నోటీసు

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No: 12/2024

O.S. No: 11/2020

బయ్యపురెడ్డి సురేంద్ర బాబు ... D.Hr.

V.s.,

బోడేపూడి రమేష్ బాబు ... J.Dr.

To,

J.Dr.: బోడేపూడి రమేష్ బాబు, 38Yrs S/o. రామారావు, హిందు, వ్యాపారం, R/o. 2వలైన్, మంజునాథ్ వెంచర్, గాంధీనగర్, దరిశి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

అను మీకు పైన తెలిపిన **E.P** లో మీరు **J.Dr** అయి ఉన్నారు. ఇందులో **U/o.21, Rule 66 of C.P.C** నోటీసులును పై కోర్టు వారు అనేక పర్యాయములు పంపియున్నానూ మీకు జారీ కానందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **తేది: 22-12-2025** న ఉదయం గం.**10-30 ని.లకు** మీరు గాని, మీ తరుపున వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ నోటీసు ద్వారా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 22-12-2025

ఇట్లు: **గువ్వల శ్రీనివాసులరెడ్డి**

దరిశి D.Hr. తరుపు అడ్వకేట్, దరిశి, ప్రకాశంజిల్లా

తేది:03-12-2025 సెల్ : 93469 17985

నోటీసు

మహారాజశ్రీ తెనాలి XI th అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో

MVOP No. 31/2024

బిట్వీన్ :

Emani Vamsi, S/o Rambabu,

Varikutivari Palem Village ..... పిటీషనర్

ఎదిరి

Peddarapu Srinu & others .... రెస్పాండెంట్స్

To,

R3 : Ranjan Kumar, S/o Surendra Prasad, Oleru Road, Peteru Village, Repalle Mandal, Bapatla Dist.

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 26-12-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 26-12-2025

మెరుగోలు బాబావలి,

పిటీషనర్ తరపు అడ్వకేట్, తెనాలి.

సెల్ : 98483 63530

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో... (సీనియర్ డివిజన్)

I.A No:101/2025 in OS No:39/2019

1) బొల్లేపల్లి కమలా దేవి వగైరాలు ... పిటిషన్స్/వాదులు.

V/S

1) బొల్లేపల్లి పాండు రంగ విఠల్ ప్రసాద్ @ పాండు రంగ విఠల్ ప్రసాదరావు వగైరాలు ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To,

R8) బొల్లేపల్లి వెంకటేశ్వరరావు S/o. లేటు పాండురంగ విఠల్ ప్రసాదరావు D.No:6-126-1, సత్యనారాయణ పురం, పామూరు గ్రామం, పామూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా లోని I.A No:101/2025, I.A No:102/2025, మరియు I.A No: 103/2025 పిటిషనర్లు మిమ్మల్ని చనిపోయిన 1వ ప్రతివాది స్థానంలో పార్టీగా చేర్పించమని దాఖలు చేసి సదరు పై మూడు పిటిషన్లలో పైకోర్టు వారి నుండి వచ్చిన నోటీసులు తీసుకొనని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా ది.12-12-2025 కు మీ యొక్క నోటీసు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. కావున వాయిదా రోజు ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు I.A No:101/2025, I.A No.:102/2025, మరియు I.A No:103/2025 అను పిటిషన్స్ పరోక్షమందు తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా ది.12-12-2025

ఇట్లు.

శ్రీ బి.అనీల్ కుమార్,

పిటిషన్స్ తరపు న్యాయవాది,

నరసరావుపేట, పల్నాడు జిల్లా.

ప్రజాశక్తి
3
గురువారం 4 డిసెంబర్ 2025

అర్హులందరికీ ఇల్లు మంజూరు

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజాశక్తి-పామూరు

అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరు చేయాలని, గ్రామాలలో ఎవరైనా అడ్డుకుంటే వారిపై కేసు నమోదు చేయాలని కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ఐక్యంగా ఉండి పామూరు మండలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అధికారులు మాట్లాడే సమయంలో అయ్యన్న కోట గ్రామానికి చెందిన ప్రజలు కాలనీ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో సర్వే చేసి అర్హులైన పేదవారిని గుర్తించి వారికి కాలనీ మంజూరు చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఎంఈఓ కోటిరెడ్డి, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, ఎల్ఎన్ పురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సింగిల్ విండో ఛైర్మన్ ఉప్పలపాడు హరిబాబు మాట్లాడారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వాసుదేవరావు, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం మండలం ఎండూరివారిపాలెం గ్రామంలో రైతుసేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. దుపాడు-1, త్రిపురాంతకం, వెల్లంపల్లి, విశ్వనాథపురం, కంకణాలపల్లి, ఎండూరివారిపాలెం, పాత అన్నసముద్రం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అందుబాటులో వున్నాయి. ధాన్యం కొన్న 6 గంటలకే రైతు అకౌంట్‌లో నగదు జమ అవుతుందని మార్కాపురం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ శివరామ క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం తహశీల్దార్ కృష్ణమోహన్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి సంగమేశ్వరరెడ్డి, త్రిపురాంతకం మండలం టీడీపీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు పాలాభిషేకం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మార్కాపురం జిల్లాగా ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కూటమి నాయకులు మంగళవారం రాత్రి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామంలో స్వీట్స్ పంచారు.

మోటార్ సైకిళ్ల దొంగల అరెస్ట్

ప్రజాశక్తి-పుల్లలచెరువు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగరాజు

ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాలో, తెలంగాణలోని హాలియాలో మోటారు సైకిళ్లను దొంగిలించిన దొంగలను అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు తెలిపారు. మండల కేంద్రమైన పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ బుధవారం సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం డిఎస్పీ నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోటార్ సైకిళ్ళు, ఇళ్లలో దొంగతనాలను నివారించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్‌లో నిఘాను ఏర్పాటు చేశామని, ప్రతి ఎస్ఐకి టాస్క్ ఇచ్చామని ఆయన తెలిపారు. మార్కాపురం డివిజన్‌లోని మార్కాపురం, పుల్లల చెరువు, ఎర్రగొండ పాలెం, పెద్దారవీడు, మార్కాపురం రూరల్, పల్నాడు జిల్లాలోని కారంపూడి, గుంటూరు టౌన్, తెలంగాన రాష్ట్రంలోని హాలియాలో 11 మోటార్ సైకిళ్లను దొంగిలించినట్లు, వీటి విలువ 10 లక్షల రూపాయలని ఆయన తెలిపారు. వినుకొండ మండలం గణేశుపాలేనికి చెందిన చొప్పవరపు వేణు, సన్నీ అను వారు ఆకతాయిలు, జులాయిలుగా తిరుగుతూ ఎక్కడైనా హ్యాండిల్ వేసుకున్న మోటార్ బైకులను టార్గెట్‌గా చేసుకొని పద కొండు మోటార్ బైక్‌లను దొంగిలించారని ఆయన తెలిపారు. చోరీ చేసిన బైకులను అమ్మకానికి పెట్టగా విచారణ జరిపిన పోలీసులు చాకచక్యంగా దొంగలను పట్టుకొని గుట్టు విప్పారని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ విజయవంతం చేసిన సిఐ అజయ్ కుమార్, ఎస్ఐ సంపత్ కుమార్, సిబ్బంది అరుణ్, వీరాంజనేయులు రమేష్, వేణు, కాశీబాబు, ఎస్ సత్యనారాయణను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఉన్నత స్థాయి ఫలితాలు సాధించాలి

జేసీ గోపాలకృష్ణ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక కస్తూరిబాగాంధీ విద్యాలయంలో విద్యార్థులు ఉన్నత స్థాయి ఫలితాలు సాధించాలని ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. వారి వసతుల గురించి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భోజనం వసతులు తాగునీరు పరిశీలించారు. అదేవిధంగా వంటశాల కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణగా చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షణ అధికారి కె హేమలత, ఏఎంఓ నాగేంద్ర నాయక్, కో-ఆర్డినేటర్ జ్వాలా రత్నం, మండల విద్యాశాఖ అధికారులు మాలకొండయ్య, రమాదేవి, ప్రిన్సిపాల్ వై అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను ఉపయోగించుకోవాలి

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అన్ని విధాలా మేలు చేస్తుందని రైతులు ఈ పథకాలను ఉపయోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని సామంతపూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కె రాధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందరికీ మేలు చేసే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ అనేక పథకాలను ప్రవేశపెట్టి మేలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పనిముట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నాగేంద్రనాయక్, దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ ఛైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు మారెళ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంది పంటను తొలగిస్తున్న దృశ్యం

కంది పంట కోయించిన తహశీల్దార్

పోరంబోకు స్థలం ఆక్రమించారనే కారణం

ప్రజాశక్తి-కంభం

కంభం మండలం కందులాపురం ఇలాకాలోని సర్వే నెంబర్ 684లో ఎ.1.20 సెంట్లు కాల్వ పోరంబోకు స్థలం ఉందని కంభం తహశీల్దారుకు కంభం గ్రామానికి చెందిన జయరాజ్ అనే వ్యక్తి అర్జీ ఇచ్చాడు. కంభం తహశీల్దార్ కిరణ్ పంట భూమి దగ్గరికి వెళ్లి తహశీల్దార్ కార్యాలయ సిబ్బందితో 20 సెంట్లు భూమిలో ఉన్న కంది పంటను దగ్గరుండి కోయించి వేశారు. కంది పంటను వేసిన వ్యక్తి ఒక మాజీ ఆర్మీ ఉద్యోగి నల్లబోతుల హరికిరణ్ మేము ఈ స్థలాన్ని 2024వ సంవత్సరంలో కొనుక్కున్నామని, తాము కోర్టు ద్వారా ముందుకు వెళ్తామని, అది ప్రభుత్వ భూమి అయితే మీరే తీసుకోండని, కంది పంటను కోయవద్దని అధికారులకు విన్నవించుకున్నా వినలేదు. అర్జీదారుడితో ఫోన్ చేయిస్తే పంటను కోయకుండా వెళ్తానని కంభం తహశీల్దార్ కిరణ్ చెప్పినట్లు బాధితులు తెలిపారు. సదరు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి.. ఆ కంది పంటను ఆటోలో వేయించి తహశీల్దార్ కార్యాలయం దగ్గరికి తీసుకొని వెళ్లగా తమపై బైండోవర్ కేసు పెట్టాడని వారు వాపోయారు.

లక్కవరం పాఠశాలకు చేయూత

ప్రజాశక్తి-తాళ్లూరు

మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ ప్రాథమిక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి చేయూతను అందించింది. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడదుస్తులు, ప్రాథమిక పాఠశాలకు మైక్ సెట్ బహూకరించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మనాభశర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్, ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరీ నారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మైక్ సెట్, క్రీడా దుస్తులు, గాంధీ చిత్రపటాలను బహూకరించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ఎస్ఎంసి ఛైర్మన్ నరేంద్రరెడ్డి, అన్నపూర్ణమ్మలను, వాచ్మెన్ యలమందను ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమంలోలయన్స్ క్లబ్ అధ్యక్షుడు చలువాది పార్థసారధి, లయన్స్ బాధ్యులు గౌతమ్ ప్రసాద్, ఎస్ అంజిరెడ్డి, నెరెళ్ల, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్దినేని శేషు, పీయిటి విజయకుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కేశినేనిపల్లె గ్రామానికి చెందిన డి గోపి చైతన్య హైస్కూల్‌లో సోషల్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ తన ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. ఆయన కుమారుడు విలియం కేరికి నాలుగు సంవత్సరాలు వచ్చినప్పటికీ నడవలేని పరిస్థితి ఏర్పడడంతో తిరుపతిలోని ఒక వైద్యశాలలో చూపించారు. వైద్యుల సూచన మేరకు బాలునికి ఆపరేషన్ అవసరమై శస్త్రచికిత్స చేయించగా ఇందుకు గాను భారీ వైద్య ఖర్చులు అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు స్పందించి, అందరూ కలిసి రూ.10,000 బాలుని వైద్య ఖర్చుల నిమిత్తం గోపికి అందజేశారు. అలాగే యర్రగొండ పాలెంలోని చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు కూడా స్పందించి బాలుని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రూ.9,000ను వైద్య ఖర్చుల కోసం గోపికి అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు, చైతన్యజ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు టీ వీరాచారి, విట్టా కోటేశ్వర్లు, బాబుల్ నాయక్, మల్లిపెద్ది రవీంద్రబాబు, అన్నంరాజు మురళీకృష్ణ, షేక్ మహబూబ్ బాషా, షేక్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

ఘనంగా వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లల చెరువు మండల విద్యావనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో భవిత కేంద్రం ఐఈఆర్ పి రంజిత్ నిర్వహించారు. వికలాంగ విద్యార్థులకు ఆటల పోటీలు, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సమావేశంలో ఎంఈవో ఎంవీ భాస్కర్ మాట్లాడుతూ వికలాంగ విద్యార్థుల హక్కులు, ప్రభుత్వ సదుపాయాలను గురించి వివరించారు. కార్యక్రమానికి సంబంధించి ఉమ్మడివరం ఎంపియుపిఎస్ స్కూల్ అసిస్టెంట్ రూపుల్ నాయక్, దివ్యాంగ విద్యార్థులకు, తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు, వి భాస్కర్, ఎంజె ఇందిరా ప్రసాద్, ఐఈఆర్‌పి రంజిత్, స్పెషల్ ఎడ్యుకేటర్స్ సోమ్లానాయక్, నరసింహారావు, ఎంఆర్‌సి సిబ్బంది సత్యం, సుబ్బారెడ్డి, ఫిజియో థెరపిస్ట్ డిఆర్ అంకారావు, దివ్యాంగ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: గౌతమీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం యర్రగొండపాలెం వినుకొండ రోడ్డులోని గౌతమీ కళాశాలలో జరిగింది. కళాశాలలో విద్యనభ్యసిస్తున్న వికలాంగ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ త్రిపురారెడ్డి మాట్లాడారు.

అర్ధవీడు: మండలంలోని అర్ధవీడు గ్రామంలో నారాయణపల్లె గ్రామానికి వెళ్లే ఎంపీపీ ఎస్‌పివి స్కూల్‌లో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈవోలు సుజాత, లక్ష్మీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు నాయక్, ఐఆర్‌టి మహబూబ్ బాషా, అక్కడి ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

దర్శి: స్థానిక మండల కేంద్రంలోని భవితా కేంద్రంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఈ కోఆర్డినేటర్ పి నాగేంద్ర నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, వసతుల గురించి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల గురించి భవిత కేంద్రంలో ఉన్న వసతులు గురించి సవివరంగా తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు కె మాలకొండయ్య, బి రమాదేవి మాట్లాడుతూ భవిత కేంద్రంలో ఉన్న అవకాశాల గురించి వివరించారు. ఆటపాటల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్పెషల్ ఎడ్యుకేటర్ యాదగిరి ఆంజనేయులు, ఐఆర్‌పి ఉల్లి గురువర్జన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శింగరాయకొండ: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, బుధవారం నాడు శింగరాయకొండ ఆర్ఎస్ పాఠశాల భవిత కేంద్రంలో ఉపాధ్యాయుడు ఐఇఆర్ పి రామిరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శింగరాయకొండ మండలం శానంపూడి గ్రామ వాస్తవ్యులు మద్దసాని శేషయ్య కుమార్తె మద్దసాని వెంకట రమాదేవి, ఊళ్లపాలెం గ్రామ వాస్తవ్యులు, గంపల శ్రీనివాసరెడ్డి కుమారుడు నూతన్‌రెడ్డికి పుట్టుకతోనే రెండు కాళ్లు బలహీనంగా ఉన్నాయి. ఇప్పుడు కూడా నడిచే పరిస్థితి లేదు. ఇద్దరికీ శింగరాయకొండ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వీల్‌ఛైర్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ డిప్యూటీ ఎంపీడీఓ రమేష్‌బాబు, రిటైర్ ఎంపీడీవో గుంజి రమణయ్య, ఊళ్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, మానవత శింగరాయకొండ మండల శాఖ కమిటీ సభ్యులు గుంటక రామలక్ష్మమ్మ, ఎంవి రత్నం, కోటపాటి నారాయణ, సిహెచ్ సుధాకర్‌రెడ్డి, జేడి వెంకట సుబ్బారావు, మహంకాళి నరసింహారావు, బి పూర్ణచంద్రరావు, సుబ్బారెడ్డి, షేక్ అబ్దుల్ అజీమ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మానవత ఛైర్మన్ గుంటక రామలక్ష్మమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ మాట్లాడారు. దివ్యాంగులైన విద్యార్థులందరికీ, శింగరాయకొండ ప్రముఖ లాయర్ సన్నెబోయిన శ్రీనివాసులు భోజన ప్లేట్స్ బహూకరించారు. ఉపాధ్యాయుడు ఐఇఆర్ పి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి

ప్రజాశక్తి - పంగులూరు

కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి కోరారు. ఎన్ ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సిపిఎం సమావేశంలో ఆమె బుధవారం మాట్లాడారు. ప్రభుత్వం వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, ఈ క్రాప్, పంట రుణాలు వంటి సౌకర్యాలు కల్పించకుండా వ్యవసాయం చేయని భూ యజమానులకు పంట రుణాలు, ఈ క్రాప్, పంట నష్ట పరిహారాలు వంటి సౌకర్యాలు కల్పిస్తుందని అన్నారు. ఇది ఎంతవరకు న్యాయమని అన్నారు. భూమి కౌలుకు తీసుకొని, ఆరుగాలం కష్టపడి పండించిన కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సౌకర్యాలు అందటం లేదని అన్నారు. రూ.లక్షలు అప్పులు చేసి, పంటలు పండించిన గిట్టుబాటు ధరలు రాక, పంట అమ్ముడుపోక కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఏ పని చేయని భూస్వాములు కౌలు డబ్బులు తీసుకుంటూనే ఆ భూమిపై వచ్చే అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్నారని అన్నారు. వ్యవసాయం చేయకుండానే వ్యవసాయం చేసినట్లు అధికారులు రికార్డులు సృష్టిస్తున్నారని అన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి

ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని కౌలు రైతులకు ఉపయోగపడే విధంగా చట్టాలు చేసి కౌలు రైతులను ఆదుకోవాలి అన్నారు. బ్యాంకర్లు భూ యజమాని సంతకం లేనిదే పంట రుణం ఇవ్వమని, భూ యజమాని పంటరుణం తీసుకుంటే కౌలు రైతుకి ఇవ్వమని చెప్పడం సరైనది కాదని అన్నారు. వ్యవసాయం ఎవరు చేస్తున్నారో గుర్తించి, వారికి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని అన్నారు. వ్యవసాయంలో 80 శాతానికి పైబడి కౌలు రైతులు ఉన్నారని, వాళ్ళు వ్యవసాయం చేయకపోతే భూములన్నీ బీడులుగా మారిపోయే పరిస్థితి ఉందని చెప్పారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులు, గంజాయి ఎక్కువై యువకులు, విద్యార్థులు వీటికి బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. నెల్లూరులో సిపిఎం కార్యకర్త పెంచలయ్య హత్య రాష్ట్ర పరిస్థితిని తెలియజేస్తుందని అన్నారు. గంజాయి, మద్యం విచ్చలవిడిగా రాష్ట్రంలో విహారం చేస్తుందనడానికి ఇది ఒక ఉదాహరణని అన్నారు. పెంచలయ్య హత్యతో రాష్ట్రం ఒకసారిగా ఉలిక్కిపడిందని అన్నారు. విచ్చలవిడిగా మద్యం, గంజాయి అమ్మకాలు జరుగుతున్న ఎక్కడా దోషులను పట్టుకుని శిక్షించిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మద్యానికి, గంజాయికి బానిసలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. గంజాయి మత్తులో ఏం చేస్తున్నావు అర్థం కాని పరిస్థితి ఉందని, గ్రామాల్లో యువకులు వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాటిని దరిచేరకుండా చూసుకోవాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యంతో వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్ళిపోతుందని అన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, పూసపాటి సుబ్బరాజు, రాయిని కృష్ణకుమారి, పాలపర్తి ఏలియా, నాయపాము ప్రభాకర్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

వ్యాపారుల దోపిడీ నుండి రైతులను రక్షించండి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రైతు పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, రైతు లందరికి టార్పాలిన్ పట్టాలు ఇవ్వాలి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి కృష్ణమోహన్, బి అగస్టిన్ కోరారు. చావలి, కైడివరు, పెనుమర్రు గ్రామాల్లో తుఫాన్ నేపథ్యంలో ఆయన రైతులను కలిసి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం ఫలితంగా వ్యాపారులు రైతులను దోపిడీ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం రూ.1700 ఉంటే వ్యాపారులు రూ.1300 మాత్రమే కొంటున్నారని అన్నారు. అధికారులు తేమ ఎక్కువగా ఉందని, మట్టి ఉందనే కారణాలతో కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. కొన్ని గ్రామాల్లో రైతుల పట్ల ఆర్‌బికె సిబ్బంది పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు, సమస్యలపై విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం నిబంధనలు సడలించైనా కొనుగోలు చేయాలని కోరారు. కలెక్టర్ చొరవ చూపి ధాన్యం వ్యాపారుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

బెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమానికి బెడ్లు బహూకరణ

ప్రజాశక్తి - చీరాల

సాల్మన్ హాస్పిటల్‌కు అనుబంధంగా షాడోస్ సంస్థ నిర్వహిస్తున్న నిర్మల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఐటిసి మేనేజర్ల సతీమణులు బుధవారం బెడ్లను అందజేశారు. గుంటూరు ఐటిసి మేనేజర్స్ సహకారంతో సంఘమిత్ర లేడీస్ క్లబ్ సభ్యులు రూ.6,500 విలువైన 4బెడ్లను అందించగా చీరాల ఐటిసి మేనేజర్స్ సహకారంతో స్ఫూర్తి క్లబ్ సభ్యులు 10బెడ్లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ డేవిడ్సన్ సాల్మన్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘమిత్ర లేడీస్ క్లబ్ ప్రతినిధి కృతి తివారి, పద్మ, లక్ష్మి, కరుణ, సమీరా, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ విభాగం సభ్యులు శర్మ, హరిహరరావు, షాడోస్ సంస్థ ప్రతినిధులు రాజా సాల్మన్, భాగ్యలక్ష్మి, అలేఖ్య, భూలక్ష్మి పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం చేయిస్తున్న హెూమియో వైద్యులు

తల్లిదండ్రులు పిల్లలను చదివించాలి

ప్రజాశక్తి - పర్చూరు

తల్లి, దండ్రులు తమ పిల్లల్ని చదివించాలని ఉప్పుటూరు ప్రభుత్వ హెూమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బాల, బాలికలకు అక్షరాభ్యాసం చేయించారు. కేవలం విద్య మాత్రమే ఒక వ్యక్తిని ఉన్నత స్థితిలో ఉంచగలదని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బాల శ్యామల, ఎంఎల్‌హెచ్‌పి శృతి, ఎఎన్ఎంలు విజయలక్ష్మి, రత్నమాల, ఆశా కార్యకర్తలు రత్నకుమారి, మేరీ పాల్గొన్నారు.

శనగలు అడిగే వారేరీ..కొనేవారేరీ?

కలెక్టర్ ముందు రైతుల ఆవేదన

ప్రజాశక్తి - పంగులూరు

'సార్ కలెక్టర్ గారు రెండేళ్ల నుండి మా శనగలు కోల్డ్ స్టోరేజీల్లో మగ్గి పోతున్నాయి. క్వింటా రూ.10వేల నుండి రూ.5,300కు ధర పడిపోయింది. ఇప్పుడు శనగలు కొనే వారెవరూ రావడం లేదు. అసలు అడిగే వారేరీ లేరు'

అని మండలంలోని చందలూరుకు చెందిన ఒక శనగ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కోల్డ్ స్టోరేజీలో ఉన్న శనగలకు అద్దెలు పెరిగిపోతున్నాయని చెప్పారు. అప్పుల వాళ్ళు ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారని చెప్పారు. సమాధానం చెప్పలేక సతమతం అవుతున్నామని ఆ రైతు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని చందలూరు రామాలయం దగ్గర రైతన్న మీకోసం' వారోత్సవాలు వర్క్ షాపుకు కలెక్టర్ హాజరైన సందర్భంగా ఆయన ఎదుట శనగ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతే ఇన్సూరెన్స్ వచ్చేదని, గత రెండేళ్ళ నుండి ఇన్సూరెన్స్ రావడం లేదని మరో రైతు తెలిపారు. ఇంతకుముందు సబ్సిడీపై రైతులకు టార్పాల్ పట్టలు ఇచ్చే వాళ్లని, ఇప్పుడు ఇవ్వటం లేదని తెలిపారు. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవని, రైతులు నష్టపోవడం తప్ప గిట్టుబాటు ధరలు లేవని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విదేశాల నుండి శనగలు, మొక్కజొన్నలు ప్రభుత్వం దిగుమతి చేసుకోవడంతో ఇక్కడి రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా పోతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చుకోవాలని కోరారు. ఈ ఏడాది అన్నదాత సుఖీబవ డబ్బు జమ కాలేదని ఒక రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం శనగలు కొన్న సందర్భాలు ఉన్నాయా, కొన్ని అవకాశం ఉందాని రైతులను అడిగారు. పంటల భీమా వేరు, పంట నష్ట పరిహారాలు వేరు, రైతులే నేరుగా తమ పంటలకు భీమా చేసుకోవాలని తెలిపారు. త్వరలో భీమా కంపెనీల సమావేశపరిచి విషయం తెలుసుకుని రైతులకు తెలియజేస్తానని చెప్పారు. భూసార పరీక్షలకు

మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

రైతులు రైతు సేవా కేంద్రాల దగ్గరకు వెళ్లి మట్టి నమూనాలు ఇస్తే, వాళ్లు మట్టి పరీక్షలు చేయిస్తారని చెప్పారు. ఇప్పటివరకు గ్రామంలో ఎన్ని మట్టి పరీక్షలు చేయించారని అధికారులను ప్రశ్నించారు. 150 మట్టి పరీక్షలు చేయించినట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు నరేంద్ర, డివి సుబ్బారావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తమ అనుభవాలు వివరించారు. బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు శ్రీనివాసులు, బిందు మాధవి రైతులకు తెలిపారు. రైతు వెంకట రామారావు అడిగిన ప్రశ్నలకు మార్టూరు ఎడిఎ సుదర్శన్ రాజు, ఎఒ డి సుబ్బారెడ్డి సమాధానం చెప్పారు. చందలూరులో భూగర్భ జలాలు పెరిగేందుకు ఊర వాగు, నడివాగులపై చెక్ డ్యాములు నిర్మించాలని మాజీ జడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు కోరారు. మాస్టర్ ట్రైనర్లు శిరీష, అశోక్లు ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన చిత్రపటాన్ని కలెక్టర్ వినోద్ కుమార్ చూసి అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె స్వరూప రాణి, తహశీల్దారు పి సింగారావు, ఈఓఆర్డీలు సుమంత్, శ్రీనివాసరెడ్డి, ఎస్ఒ అనంతరాజు, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వాసు, ఎంఇఒ వీరాంజనేయులు, ఎపిఒ సంతోషం, చందలూరు సర్పంచి పెంట్యాల కృష్ణారావు, పంచాయతీ సెక్రెటరీ కళ్యాణి, ఎంపిటీసీ వాసవి శేషరావు, హార్టికల్చర్ అధికారి దీప్తి, హౌసింగ్ ఎఇ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ

ప్రజాశక్తి - మార్టూరు

ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ రోడ్డుమీద చెప్పులు కుట్టుకుంటూ జీవనోపాధి పొందుతున్న కార్మికులు, తోపుడుబండ్లపై వ్యాపారం చేస్తూ జీవిస్తున్న చిరు వ్యాపారులకు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు మాదాల సాంబశివరావు, చెరుకూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద గొడుగులు పంపిణీ చేశారు. రోటరీ మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు ఆర్థిక సహాయంతో ఇస్తున్నట్లు తెలిపారు.

గొడుగులు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

కార్యక్రమంలో జాష్టి సాంబశివరావు, బొల్లేపల్లి సత్యనారాయణ, గోనుగుంట్ల రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

జాతీయ హాకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

తిరుపతి జిల్లా చంద్రగిరిలో గత నవంబర్ 22 నుండి 24 వరకు జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి అండర్-14 హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన జమ్ములపాలెం జెడ్‌పి హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి ఎస్ జస్వంత్ జాతీయస్థాయి హాకీ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికయ్యాడు. జాతీయ పోటీ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్ నగరంలో జరగనున్నది. ఈ సందర్భంగా హెచ్‌ఎం వివి కృష్ణారావు, డిఇఒ ఎస్ పురుషోత్తం, పిఇటి బోయిన వీరచంద్ర అభినందనలు తెలిపారు.

మాట్లాడుతున్న డాక్టర్ పి ప్రసూనరాణి

పెరిగిన చదువు ప్రాధాన్యత

ప్రజాశక్తి - బాపట్ల

ప్రపంచీకరణ వలన వ్యవసాయ విద్య ప్రాముఖ్యత మరింత పెరిగిందని, భారతీయ వ్యవసాయ రంగంపై దీని ప్రభావం ఆశాజనకంగా ఉందని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి ప్రసూనరాణి అన్నారు. మాజీ కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించబడిన సభలో ఆమె మాట్లాడారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు ఉపాధి అవకాశాలు పెంచుతాయని అన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించ్చని తెలిపారు. అది రైతుకు లాభదాయకంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ ఎం రమాదేవి, క్రాప్ ఫిజియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె జయలలిత, ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కె సుశీల మాట్లాడారు. వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీల విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. కీటక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ సి సంధ్యరాణి, ఎకనామిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ హైమజ్యోతి, డాక్టర్ ఎం తుషార్ పాల్గొన్నారు.

కొత్త జాబ్‌కార్డుల పంపిణీకి చర్యలు

మాట్లాడుతున్న పీడీ జోసఫ్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కొత్త జాబ్ కార్డులు పంపిణీకి చర్యలు తీసుకోవాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.జోసఫ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఒంగోలు జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం నుంచి ఆయన కొత్త జాబ్ కార్డులు పంపిణీ, కూలీలకు ఉపాధి కల్పించటం, ఫారమ్ పాండ్స్ నిర్మాణం, గోకులాల నిర్మాణంపై ఆయన ఎపిడిలు, ఏపిఒలు, ఈసిలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఆదేశించారు. జాబ్ చార్ట్ ప్రకారం పని దినాలు కల్పించటంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత నెల 22న గ్రామ పంచాయతీలలో ఈ-కెవైసి నమోదు చేసుకోని వారికి గ్రామ సభలు నిర్వహించిన సమయంలో కొత్త జాబ్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారులు, అర్హులైన కూలీలకు జాబ్ కార్డులు పంపిణీ చేయటానికి చర్యలు చేపట్టాలన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉద్యానవన తోటలను ఈనెల 15 లోపు పూర్తి చేయాలన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో ఎపిడిలు, ఏపిఒలు పాల్గొన్నారు.

ప్రత్యేక డ్రైవ్‌ను పరిశీలిస్తున్న కమిషనర్, మేయర్

తాగునీటి ట్యాంకుల శుభ్రతకు ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్
ప్రకాశం జిల్లాలోని తాగునీటి సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరుచుటకు ఈ డిసెంబర్ మాసాన్ని "జల సురక్ష మాసం" గా ప్రకటించి ఉన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ నగరంలోని 22 ఎలివేటెడ్ లెవెల్ స్టోరేజ్ రిజర్వాయర్ (ఇ.యల్.యస్.ఆర్)లను శుభ్ర పరిచేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. అందులో భాగంగా బుధవారం నాడు కమిషనర్, ఇంజనీరింగ్ సిబ్బందితో రాంనగర్ 9వ లైన్‌లో గల ఇ.యల్.యస్.ఆర్ ను క్లీన్ చేసే కార్యక్రమాన్ని ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ , మేయర్, సంబంధిత డివిజన్ కార్పొరేటర్లతో కలిసి పరిశీలించారు. కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలోని ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించే విధముగా నగరంలో గల 22 ఇ.యల్.యస్.ఆర్‌లను ప్రతి నెలా శుభ్రపరిచి వాటిని రికార్డ్ చేయటం జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్ చింతపల్లి గోపి, టిడిపి నేత ఆదినారాయణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హింసను అరికట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

ఐద్వా ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న మహిళలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ
సమాజంలో రోజురోజుకీ మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న హింసను అరికట్టడంలో పాలకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి విమర్శించారు. హింసా వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా నవంబర్ 25 న అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం వరకు ఐద్వా ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలో భాగంగా బుధవారం నాడు స్థానిక గాంధీనగర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళలు ఇంటా, బయట ఎక్కడో ఒకచోట ఏదో ఒక రకమైన హింసకు, అకత్యాలకు, అవమానాలకు గురవుతూనే ఉన్నారని అన్నారు. లైంగిక ఆధారంగా జరుగుతున్న హింసను అరికట్టేందుకు, సమాజంలో అవగాహన, చైతన్యం కల్పించేందుకు నవంబర్ 25ను ఐక్యరాజ్యసమితి స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీలపై జరుగుతున్న హింసా వ్యతిరేక దినంగా ప్రకటించిందని తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి జి ఆదిలక్ష్మి, జిల్లా నాయకులు బి రాజ్యలక్ష్మి మాట్లాడారు. కార్యక్రమానికి ఐద్వా నగర అధ్యక్షురాలు బి గోవిందమ్మ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాండ్రు యస్ కె నాగూర్, బికె రాజేశ్వరి, యస్ డి అమీరున్నీస్సా, కె కోమలి, లక్ష్మి, టి బాలమ్మ, రమణమ్మ, కోటేశ్వరమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

డెంగీతో బాలిక మృతి

శ్రీవల్లిక (ఫైల్)

ప్రజాశక్తి-కంభం
డెంగీతో బాలిక మృతిచెందిన ఘటన కంభం మండలం, జంగంగుంట్ల గ్రామంలో బుధవారం జరిగింది. జంగంగుంట్లకు చెందిన పులిగుజ్జు శ్రీవల్లిక(13) స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. ఇటీవల కొన్ని రోజులుగా శ్రీవల్లిక తీవ్ర జ్వరంతో బాధపడుతోంది. వైద్యులు పరీక్షలు చేసి.. డెంగీ అని చెప్పారు. కంభంలోని వెంకటేశ్వర హాస్పిటల్‌లో బాలిక చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందింది. డెంగీతో బాలిక మృతిచెందడంతో జంగంగుంట్లలో భయాందోళన నెలకొంది.

రూ.3,191 కోట్లతో ప్రాజెక్టుల నిర్మాణం

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా
బాపట్ల జిల్లాలో రూ.3,191 కోట్లతో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణం జిల్లాను వేగంగా అభివృద్ధిలోకి తీసుకెళ్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ న్యూ విసి హాల్లో హైబ్రిడ్ మోడ్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో చేపట్టిన పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాపట్ల జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్నందున ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పర్యాటకంగానూ నూతన ఒరవడి సంతరించుకోనుందన్నారు. బాపట్లలో తొమ్మిది ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. వీటిని త్వరగా పూర్తిచేస్తే అభివృద్ధితో పాటు పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా విరాజిల్లుతోందన్నారు. 167-ఎ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు రూ.796.93 కోట్లతో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. వాగులుంటే వాటికి చప్టాలు నిర్మించాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి 544-జి నిర్మాణ పనులు రూ.458.65 కోట్లతో జరుగుతున్నాయన్నారు. బాపట్ల జిల్లాను తాకుతూ రహదారి వెళ్తుందన్నారు. నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. రూ.1,700.2 కోట్లతో నిర్మిస్తున్న గుంటూరు- నిజాంపట్నం జాతీయ రహదారి పనులు వడివడిగా సాగాలన్నారు. రూ.9.75 కోట్లతో చేపట్టిన రేపల్లె-నిజాంపట్నం రాష్ట్రీయ రహదారి నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. అలాగే రూ.8.91 కోట్లతో 4.6 కిలోమీటర్ల మేర నిడుబ్రోలు-చందోలు రాష్ట్రీయ రహదారి విస్తరణ పనులు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మత్స్యశాఖ డిడి గాలి దేవుడు, వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ, ఆర్ అండ్ బి డి.అరుణ కుమారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- ముసి నదికి సాగర్ నీరు, పాలేరుకు వెలిగొండ జలాలు కేటాయింపు
- ఇరిగేషన్, తాగునీరు, సాగునీటి అంశాలకు ప్రాధాన్యత
- హాస్టళ్ల రూపురేఖలు మారేలా మరమ్మతులు..కొత్త భవనాలు
- 'ప్రజాశక్తి'తో మంత్రి డోలాశ్రీబాలవీరాంజనేయస్వామి

నారా లోకేష్‌తో మంత్రి స్వామి (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో
కొండపి నియోజకవర్గంలో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసినట్లు రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి చెప్పారు. ఏడాదిన్నరలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కువ ప్రాంతం వర్షాధారంపై ఆధారపడినందున వేసవిలో సాగునీరు, తాగునీటికి ఇబ్బందులున్న రీత్యా ముసినదికి 0.60 టిఎంసిల సాగర్ జలాలను, పాలేరు నదికి 0.80 టిఎంసీల వెలిగొండ జలాలు కేటాయించేలా ఉత్తర్వులు తెచ్చినట్లు తెలిపారు. దీని వల్ల నీటి వాడకం హక్కుగా ఉంటుందన్నారు. వేసవిలో నియోజకవర్గంలో ఈ నదులు ఎండిపోయి.. పశువులకు కూడా నీళ్లు అందుబాటులో లేకుండా పోతున్నాయని పేర్కొన్నారు. రైతులు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనంలోకి తీసుకొని ఈ నీటి కేటాయింపులు అధికారికంగా తెచ్చామన్నారు. ఈ కేటాయింపుల వల్ల చివరి ప్రాంతాలైన బింగినపల్లి, పాకల వరకూ నీటిని అందించేందుకు వీలుంటుందన్నారు. కనీస మౌలిక సదుపాయాల కింద రహదారుల అభివృద్ధికి వివిధ శాఖల కింద ఎక్కువ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. వర్షాలకు రహదారులు సక్రమంగా లేకుంటే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. ఇందులో భాగంగా రూ.24 కోట్లతో గ్రామాల్లో సిమెంటు రోడ్లు వేసినట్లు తెలిపారు. ఆర్అండ్‌బి శాఖ పరిధిలోనూ రూ.24 కోట్లతో రహదారుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల మధ్య ఉండే పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని రోడ్లకు రూ.40 కోట్లు కేటాయించి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.3 కోట్లతో పైపులైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు వంటివి చేపట్టామన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.2.50 కోట్లతో వివిధ పనులు చేపట్టినట్లు తెలిపారు. దేవాదాయశాఖ పరిధిలో ఉండే దేవాదాయ ఆధునీకరణ పనులు, రహదారులకు రూ.10.1 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మర్రిపూడి కొండ మీద ఉన్న దేవాలయం వరకూ రూ.4 కోట్లతో రోడ్డు వేసినట్లు తెలిపారు. ఇరిగేషన్‌శాఖ పరిధిలో రూ.7 కోట్లతో వివిధ పనులు చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.10 కోట్లకు పైగా బాధితులకు సాయం అందించామన్నారు. తన శాఖ పరిధిలోనూ రాష్ట్రంలో రూ.205 కోట్లతో హాస్టళ్ల మరమ్మతులు, టాయిలెట్స్ కోసం రూ.58 కోట్లు, నూతన హాస్టల్ భవనాల కోసం రూ.105 కోట్లు కేటాయించామన్నారు. పనులు చాలా వేగంగా జరుగుతున్నాయన్నారు. హాస్టళ్లలో తాగునీటిని అందించేందుకు ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. పిల్లలకు ట్రైసైకిళ్లు, ల్యాప్‌ట్యాప్‌లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని సమస్యలను ఎప్పటికప్పుడు సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకుపోయి పరిష్కారాలు కోసం నిరంతరం దృష్టి సారించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎక్కువ సమయం అందుబాటులో ఉండేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. వివిధ సమస్యలతో వచ్చేవారికి స్వాంతన కలిగించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారాల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేస్తున్నామన్నారు. అటు అధికారులు, ఇటు మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో సమన్వయంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. కొండపి నియోజకవర్గంలో మూడు సార్లు తనను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తన శక్తిమేర కృషి చేస్తామన్నారు. రానున్న కాలంలోనూ నీతినిజాయితీలతోనే పాలన సాగిస్తామన్నారు. ఇక జిల్లాలోనూ అన్ని నియోజకవర్గాలలో ఉన్న సమస్యలపైనా ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలతోనూ సంప్రదింపుల్లోనే ఉన్నట్లు తెలిపారు. మార్కాపురం జిల్లా కలల సాకారం చేసినట్లు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనులను వచ్చే జూన్ నాటికి పూర్తిచేసి రైతులకు నీళ్లిస్తామన్నారు. కొత్త జిల్లాల్లోనూ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



ఆర్థిక విప్లవం దిశగా వికలాంగుల గ్రూపులు

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - చిన్నగంజాం

మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు కూడా స్వయం ఉపాధి సంఘాలను బలోపేతం చేసుకుని ఆర్థిక వృద్ధి సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు ప్రత్యేక మద్దతు, రుణాలు, శిక్షణలు, ఉపాధి అవకాశాలు విస్తృతంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అననారు. తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశం ఉపాధి, విద్య, ఆరోగ్యం, పింఛన్ల పెంపు, నైపుణ్యాభివృద్ధికి వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా చేతి కర్రలు, నడుం బెల్టులు, వీల్ చైర్లు, మెడ పట్టీలు, మోకాలు పట్టీలు, రైల్వే పాసులు, నిత్యవసర సరుకుల కిట్లు, స్వయం ఉపాధి కోసం 10 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువైన రుణాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్, ఎఎంసి చైర్మన్ గుంజి వెంకట్రావు, నాయుడు హనుమంతరావు, ఆజాద్, చిన్న, సుబ్బారెడ్డి, భాస్కరరెడ్డి, కొండలు, లక్ష్మి, సంధ్య, రామాంజనేయులు, సత్యం, సందు శీను పాల్గొన్నారు.

పంగులూరు : దివ్యాంగుల అభ్యున్నతికి ప్రజలంతా తోడ్పాటు అందించాలని స్టేట్ బ్యాంకు మేనేజర్ బి శ్రీనివాసరావు కోరారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా స్థానిక భవిత కేంద్రంలో ఆయన మాట్లాడారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల స్పెషల్ ఎడ్యుకేటర్ బి భాస్కర్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న సదుపాయాలు వివరించారు. పిల్లలకు చిలుకూరి రాములు, సీతారామ జ్ఞాపకార్థం చిలుకూరి శ్రీధర్ తరఫున హేమలత 30 దుప్పట్లు, ఎస్‌బిఐ మేనేజర్ లంచ్ బాక్సులు అందజేశారు. కొండేపి రామాంజమ్మ పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ నాగభూషణం, హెచ్ఎం బాచిన లలిత కుమారి, కంకణాల శ్రీనివాసరావు, గుర్రం లక్ష్మీప్రసాద్, ఐఈఆర్ పి అరుణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అద్దేపల్లి భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఇఒ పులి లాజరు, నీలం దేవరాజులు మాట్లాడారు. సాధారణ పిల్లల వల్లే ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు కూడా ప్రతిభాపాటవాలు ఉంటాయని అన్నారు. హెచ్ఎం మాచర్ల రంగయ్య, ఐఐటి ఉపాధ్యాయులు కె రత్నాకర్, సంషేర్ ఆలీ, నరసింహారావు, సుభాషిని పాల్గొన్నారు.

ఇంకొల్లు : స్థానిక భవిత సెంటర్‌లో జరిగిన వికలాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఎఎస్ఓ సాగర్, ఎంఇఒ ఎ శ్రీనివాసరావు, జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్ఎం బాలకృష్ణ మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు . మూకిటి హరిబాబు, వెంకట అవినాష్, పి పుష్పలత, జివి రమేష్, షేక్ సుభాని పాల్గొన్నారు.

మార్టూరు : పట్టుదలతో జీవితాన్ని గెలిచే యోధులు దివ్యాంగులని ఎంఈఓ వస్త్రం నాయక్ తెలిపారు. స్థానిక భవిత కేంద్రంలో ఉపాధ్యాయురాలు చిగురుపాటి నాగ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ గీతిక, హెచ్ఎం జయ కుమార్ పాల్గొన్నారు.

రేపల్లె : దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని విశ్వశాంతి స్కూల్లో అరుణ శ్రీ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కె గౌరీ శంకర్ అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్, దివ్యాంగుల సంఘం రాష్ట్రకార్యదర్శి నీలా.జోజిబాబులు మాట్లాడారు. వైకల్యంతో అవరోధాలు, కష్టాలు ఎదుర్కొంటూ జీవిస్తున్న దివ్యాంగులకు అని సందర్భాల్లో అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జి మురళి, కార్యదర్శి జి కృష్ణ మాస్టారు, తెలుగుదేశం అధ్యక్షులు ఎం రామకృష్ణ, స్టాలిన్, నసీమా, డిప్యూటీ తహశీల్దారు, ఆర్టీసీ నుండి ఆనంద్ పాల్గొన్నారు.

రేపల్లెలో మాట్లాడుతున్న సిహెచ్ మణిలాల్

రైతుకు అండగా కూటమి ప్రభుత్వం

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - చిన్నగంజాం

సిఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మండలంలోని చిన్నగంజాం రైతు భరోసా కేంద్రంలో రైతన్నా మీ కోసంలో ఆయన మాట్లాడారు. రైతుల అనిశ్చితి, మధ్యవర్తుల దోపిడీ నేపథ్యంలో ప్రభుత్వం ఎఫ్‌పిఒల రైతు ఉత్పత్తుల కేంద్రాలను బలోపేతం చేస్తూ రైతులను సంఘటితం చేస్తోందని పేర్కొన్నారు. నల్లబర్లీ రైతులు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ముందడుగు వేసి పొగాకు కొనుగోళ్లు చేసినట్లు తెలిపారు. రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తూ గత ప్రభుత్వంలో నిర్వీర్యాని గురైన అనేక పథకాలు పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. యంత్ర పరికరాలు, సూక్ష్మ పోషకాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్, ఎఎంసి చైర్మన్ గుంజి వెంకటరావు, ప్రత్యేక అధికారి లవన్న, డిఎల్డిఒ పద్మావతి, తహశీల్దారు జె ప్రభాకర్, ఎంపిడిఒ ధనలక్ష్మి, ఎఒ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

భట్టిపోలు : రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని ప్రత్యేకాధికారి డాక్టర్ బి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పల్లెకోనలో రైతన్న మీ కోసం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలో 13,051ఎకరాల్లో వరి పంట ఇ-పంటలో నమోదు చేసినట్లు ఎఒ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు శ్రీనివాసరావు, , డిప్యూటీ తహశీల్దారు శాంత లక్ష్మి, విఎఎ రత్న రాజు పాల్గొన్నారు.

కర్లపాలెం : దేశానికి రైతులే వెన్నెముకని ఆర్‌డిఒ పి గ్లోరియా అన్నారు. మండలంలోని పేరలి రైతు భరోసా కేంద్రంలో రైతన్న కోసం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ షాకిర్ పాషా, ఆర్ఐ మాధవ కిరణ్, డిపిఎం హుస్సేన్, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, ఎఒ సుమంత్ కుమార్, మోహిద్దీన్ బేగ్ పాల్గొన్నారు.

అద్దంకి : రైతుల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా రైతన్నా మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎడిఎ బి ఎఫ్రాయిం తెలిపారు. మండలంలోని సింగరకొండపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి, స్వాములు, విఎఎ ప్రత్యూష, ఎఇఒ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బాపట్ల : రైతన్న మీకోసం వారోత్సవాల సందర్భంగా మండలంలోని చెరువు జమ్ములపాలెం రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన సభలో స్పెషల్ ఆఫీసర్ శివ లీల, ఎడిఎ కె ధనరాజు మాట్లాడారు. కార్యక్రమంలో ఎఆర్ఎస్ శత్రావేత డాక్టర్ బి క్రిష్ణవేణి, ఏరువాక కేంద్రం శాత్రావేత అచ్చుతా రామరాజు, టిడిపి ప్రెసిడెంట్ చెన్నూపాటి కిషోర్ పాల్గొన్నారు.

నగరం : మండలంలోని చినమట్లపూడి రైతు సేవ కేంద్రం పరిధిలో 'రైతన్న మీ కోసం' ఎఒ వి రమేష్ బాబు అధ్యక్షత వహించారు. నవంబర్ 24 నుండి 29 వరకు వారోత్సవాలు నిర్వహించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ మాట్లాడారు. రేపల్లె ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మి, తహశీల్దారు జి నాంచారయ్య, ఎంపిడిఒ బి శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దారు ఎన్ సత్యనారాయణ, పశు సంవర్ధక శాఖ ఎడి నాంచారయ్య, జనసేన ఇన్‌ఛార్జి మత్తి భాస్కరరావు, టీటీడీ మండల అధ్యక్షులు చింతల. సుబ్బారావు, వి వీరయ్య పాల్గొన్నారు.

నగరంలో మాట్లాడుతున్న రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి

మాట్లాడుతున్న యద్దనపూడి ఎఒ కుమారి

ఎస్‌హెచ్‌జి సభ్యులకు శిక్షణ

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో బుధవారం 'రైతన్నా మీ కోసం' వర్క్ షాపును స్వయం సహాయ సంఘాలు, రైతులకు శిక్షణను ఆర్‌ఎస్‌కె సిబ్బంది నిర్వహించారు. రైతులు, డ్వాక్రా మహిళలు, మహిళా రైతులు హాజరయ్యారు. గ్రామాల్లో సాగు చేస్తున్న పంటలు, ప్రస్తుతం ఆచరిస్తున్న సాగు విధానాలు చర్చించడం తోపాటు దిగుబడిని పెంచుకోవడానికి పాటించాల్సిన పద్ధతులు, పంటల సరళి, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో టెక్నాలజీ ఉపయోగించడం, సమర్ధ నీటి నిర్వహణ, ప్రకృతి వ్యవసాయం ద్వారా ఖర్చు తగ్గించుకొని నాణ్యమైన దిగుబడులు తీయడం వంటి అంశాలు ఎఒ కుమారి వివరిచారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపిడిఒ కృష్ణ, పశు వైద్యాధికారి శారద, పిఎసిఎస్ అధ్యకులు వి వేంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యకులు ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ సాంబయ్య పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో వైభవంగా మాల వితరణ బుధవారం నిర్వహించారు. వెయ్యి మందికి అన్నదానం చేశారు. బల్లికురవ మండలం కొండాయపాలెం, దూళిపాళ్ల రామ గోవిందం స్వాములకు రాత్రి టిఫిన్, ఉదయం పాలు, స్వామి కాడ వ్రతం చేశారు. అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు, పాలక మండలి అధ్యక్షులు చుండూరి మురళి సుధాకరరావు ఆధ్వర్యంలో హనుమత్ వ్రతంలో పాలక మండలి అధ్యక్షులు మురళి సుధాకరరావు దంపతులు పాల్గొని పూజ, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ జరిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు నూతి ప్రసాదు, బత్తుల చంద్రశేఖర్, నాగమ్మ, వెంకట నారాయణమ్మ, ఆకుల కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

శ్రీనివాసరావును అభినందిస్తున్న దృశ్యం

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఎపి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కళ్యాణం శ్రీనివాసరావును మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో కలిసి జనసేన అద్దంకి నియోజకవర్గ నాయకులు చల్లా వెంకట కృష్ణారావు, పూర్ణచంద్రరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల నాయకులు కరుణాకరన్, షేక్ మీరావలి పాల్గొన్నారు.

సందేశం ఇస్తున్న పాస్టర్ వి ఇమ్మానుయేల్

ప్రేమను పంచటమే క్రిస్మస్

ప్రజాశక్తి - కర్లపాలెం

ఆపదలో ఉన్న ఇతరులను ఆదుకొని ప్రేమను పంచటమే నిజమైన క్రిస్మస్ అని పాస్టర్ విన్నకోట ఇమ్మాన్యుయేల్ అన్నారు. మండలంలోని నర్రావారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ పాముల వినోద్, జి స్వర్ణరాజ్, బి రవికుమార్, పాస్టర్ కాగిత డేవిడ్, పాస్టర్ రమేష్ పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం తనిఖీ చేస్తున్న సభ్యులు

విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - కారంచేడు

విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంఈఓ2 మొలబంటి వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక ఆదర్శ పాఠశాలను తనిఖీ చేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాల్లో గ్రామస్తుల సహకారంతో విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రమేష్, బాబురావు, కోటేశ్వరరావు, నాగేశ్వరావువు, హెచ్ఎం సరోజిని, ఉపాధ్యాయులు పద్మావతి, పావులూరి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు గోపి కృష్ణ

ఆధునిక వ్యవసాయం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు అలవర్చుకుని డిమాండ్‌కు తగ్గ పంటలు పండిస్తూ లాభాలు పొందాలని తహశీల్దారు గోపి కృష్ణ అన్నారు. మండలంలోని గవినివారి పాలెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఒ పి నిర్మలాదేవి, ఎంపిడిఒ పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థులకు బహుమతులు పంపిణీ

బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్రంబడి హెచ్ఎం గర్నెపూడి శ్యామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ కెవి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులు అన్ని రంగాల్లో బాగా రాణిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తే ఇంకా అభివృద్ధి చెందుతారని అన్నారు. పిల్లల సమస్యలు తెలియజేస్తే తనకానీ, దాతల సహకారంతోగానీ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. భవితా కేంద్రం ఉమ్మడి ప్రకాశంలో మోడల్ కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు, దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఆట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బెంగుళూరులో నివాసం ఉంటున్న కన్నెబోయిన శ్రీనివాసరావు, అనూరాధ దంపతులు ఏర్పాటు చేసిన రగ్గులు 25 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం ధనలక్ష్మి, జె బాబురావు, జయకుమారి, ఐఈడి ఎస్ఎస్ రామమోహనరెడ్డి, ఐఈఆర్‌టీ ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, సిఆర్ పి గురవయ్య పాల్గొన్నారు. స్థానిక రహదారి బంగ్లా కార్యాలయంలో దివ్యాంగ సోదరుల సమక్షంలో కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దివ్యాంగులకు రూ.6వేలకు పెన్షన్ పెంచడమే కాక అనేక పథకాలు అమలులోకి తెచ్చారు. నియోజకవర్గంలో 130 మోటార్ వెహికల్స్ ఇవ్వటం సంతోషంగా ఉందని తెలిపారు. బదిరుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ సురేంద్రబాబు, కూకట్ల రమేష్, ఘంటసాల శ్రీరామకృష్ణరెడ్డి, షేక్ ఉస్మాన్, శ్రీకాకొల్లి శ్రీనివాసరావు, ఘంటసాల శేషారావు, కాసరగడ్డ బాల రాంబాబు, మేదరమెట్ల భద్రయ్య, అల్లం ధనలక్ష్మి, గుమ్మల్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పర్చూరు : స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ ఎ శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలని తెలిపారు. దివ్యాంగుల్లో ఇమిడి ఉన్న నైపుణ్యాలు వెలికి తీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని, వారిపట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పిల్లలకు పండ్లు, పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ2 వెంకట్రామయ్య, జడ్పీ స్కూల్ హెచ్ఎం నాగిరెడ్డి, న్యాయవాదులు పూరిమెట్ల జాన్ బాబు, అశోక్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ విజయ గీతిక, భవిత భవన్ సిబ్బంది గీతాంజలి, పి చంద్రిక, రాజ్యలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఎంపీపీ ఎస్ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు ఎంఈఓ2 గార్ల దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. దివ్యాంగ పిల్లలకు పెన్నులు, నోట్ బుక్స్, ప్యాడ్లు బహుకరించారు. సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలు ప్రతి ఒక్కరు ఏదో ఒక చోట పాఠశాల్లో పేరు నమోదై ఉండాలని అన్నారు. పిల్లలకు అలవెన్సులు, సదరం స్లాట్ గురించి వివరించారు. 10వ తరగతిలో పిల్లలకు అందే సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె అనురాధ, ఎం బాలి, డి పాపయ్య, అపర్ణ, ఐఇఆర్ పి చినకోటేశ్వరరావు పాల్గొన్నారు.

రేపల్లె : దివ్యాంగులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ ఫలాలు అందుకోవాలని ఎంపిడిఒ సిహెచ్ రవిబాబు అన్నారు. స్థానిక భవిత స్కూల్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు విద్యా, ఉద్యోగ, రైల్వే, బ్యాంకింగ్, విద్యుత్, హెల్త్, ఆర్టీసీ తదితర ప్రభుత్వ రంగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించి అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్పిడి ప్రసాద్, ఎంఈఓ రత్న శ్రీధర్, ప్రిన్సిపాల్ అనురాధ, వాలంటీర్లు చెన్ను నాగమల్లేశ్వరరావు, సయ్యద్ తాహిర్ అహ్మద్, ఆర్ శ్రీనివాసరావు, ఆలా మోషే పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రేపల్లె ఎంపిడిఒ రవిబాబు

బహుమతులు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతి

ప్రజాశక్తి - బల్లికురవ

డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి స్థానిక భవిత కేంద్రంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలి రాష్ట్రపతిగా ఆయన సేవలను రోటరీ ప్రతినిధులు కొనియాడారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కోశాధికారి జి రవికుమార్, జాస్తి సాంబశివరావు, మధుమాల కోటేశ్వరరావు, చల్లగుండ శ్రీనివాసరావు, గాలి గంగాధర్, డేవిడ్పాల్ పాల్గొన్నారు.

రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బాపట్ల : డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల్లో తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సేవలు స్మరించుకున్నారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రవిబాబు, డాక్టర్ కె కృపావతి, డాక్టర్ కెవిఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

5న మంత్రుల పర్యటన

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 5న శుక్రవారం స్థానికంగా నూతనంగా నిర్మించిన పిహెచ్‌సి, సచివాలయం, కర్మశాల ప్రారంభోత్సవంతోపాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళను మంత్రి సత్య కుమార్ యాదవ్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేస్తారని తెలుగుదేశం అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు జంక్షన్‌లో బుధవారం అద్దంకి, నార్కెట్‌పల్లి రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్నై నుండి హైదరాబాదు వెలుతున్న అశోక్ లైలాండ్ ఐజాక్స్ వాహనం ఎదురుగా వెలుతున్న ఎక్సెల్ టివిఎస్50 వాహనంపై వెలుతున్న వ్యక్తిని ఢీకొట్టింది. దీంతో ఆ వ్యక్తి వాహనం ముందు టైర్ కింద పడి తల భాగం నుజ్జు నుజ్జై అక్కడికక్కడే మృతి చెందాడు. పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం అచ్చయ్య పాలెంకు చెందిన జాస్టి నాగయ్య అలియాస్ నాగేశ్వరరావు (53) గ్రామంలో వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాడు. బుధవారం తన ఎక్సెల్ టీవీఎస్ వాహనాన్ని రిపేర్ చేయించుకునేందుకు అడ్డరోడ్డు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో జంక్షన్‌లో తన వాహనాన్ని తిప్పుకునే క్రమంలో వెనుకాలే అతివేగంగా వచ్చిన అశోక్ లైలాండ్ లారీ ఢీకొంది. దీంతో నాగయ్య వాహనంతో పాటు లైలాండ్ ముందు టైర్ కింద పడిపోయాడు. ముందు టైరు నాగయ్య తల మీదుగా వెళ్లడంతో నాగయ్య నుజ్జు నుజ్జయింది. తన టీవీఎస్ వాహనం తుక్కు తుక్కయ్యింది. నాగయ్యకు భార్య, ఒక అమ్మాయి ఉంది. విషయం తెలిసిన వెంటనే అచ్చయ్యపాలెంలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలాన్ని సీఐ వెంకటరావు, ఎస్ఐ పట్టాభిరామయ్య పరిశీలించారు. టైర్ కింద ఉన్న నాగయ్య మృతదేహాన్ని ప్రోక్లైన్ సహాయంతో వాహనాన్ని పైకి లేపి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

లారీ టైరుకింద మృతి చెందిన నాగయ్య (53)

రక్తం ఓడుతున్న రహదారులు

అద్దంకి నుండి నార్కెట్‌పల్లి వెళ్లేరహదారి, గుంటూరు నుండి కర్నూలు వెల్లే రహదారులపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎక్కువగా బైకులపై వెళ్లే వారే మృత్యువాత పడుతున్నారు. ఈ అడ్డ రోడ్డు జంక్షన్ విస్తరించకపోవడం, రోడ్డు ఇరుకుగా ఉండటం, వాహనాల రద్దీ ఎక్కువగా ఉండి అతివేగంగా వెళ్లడం, స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 25 మందికి పైగా మృత్యువాత పడ్డారు. అంతేగాక క్షతగాత్రులైన వారు కూడా 20కి పైగానే ఉంటారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారులపై జరిగే ప్రమాదాలు అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి - పర్చూరు

రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలని జెసి భావన సూచించారు. మండలంలోని ఉప్పుటూరు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రైతన్న మీకోసం వర్క్ షాప్ బుధవారం నిర్వహించారు. 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ ప్రవీణ, డాక్టర్ మాధవి, ఎఇఒలు రాధ, శ్రీకాంత్, ఎంఎహెచ్ఓ డాక్టర్ అరుణ, ఎఒ రవి ప్రకాష్, తహశీల్దారు బ్రహ్మయ్య, ప్రొఫెసర్లు మురళి నాయక్, అపర్ణ, జెడ్‌బిఎంఎఫ్ పద్మజ, విఎఎ లీలసత్య, ఈఒ దామా నాగేశ్వరరావు, టిడిపి నాయకులు హుస్సేను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి భావన

మాట్లాడుతున్న సిఐ ఎం శేషగిరిరావు

శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - మార్టూరు

విద్యార్థుల రక్షణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ మాదినేని శేషగిరిరారావు తెలిపారు. స్థానిక హర్షిణి కళాశాల్లో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ఫోక్సో చట్టం, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి తమతోపాటు తల్లిదండ్రుల మొబైల్ ఫోన్లలో శక్తి యాప్ ఇన్ స్టాల్ చేసుకోవాలని చెప్పారు. అత్యవసర సమయాల్లో యాప్ ద్వారా సమాచారం పోలీసులకు అందిస్తే సత్వరమే సహాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రేవతి, మార్టూరు ఎస్ఐ షేక్ సైదా, ప్రిన్సిపల్ గడ్డం ఆంజనేయులు, రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ ఆర్ రాంబాబు

బాపట్ల : ర్యాగింగ్‌పై పట్టణ సీఐ ఆర్ రాంబాబు డాక్టర్ ఎన్‌టిఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ర్యాగింగ్ చట్టాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, శక్తి యాప్ వినియోగం, సైబర్ నేరాల రకాల గురించి వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డిడి స్మిత్, కళాశాల ఒఎస్ఎ డాక్టర్ కె కృపావతి, డాక్టర్ జి రవిబాబు, డాక్టర్ కెవిఎస్ రామిరెడ్డి, డాక్టర్ డి విజయకుమార్, డాక్టర్ ఎ అశోక్ కుమార్, ఎఒ పద్మ తులసి పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న వరికుటి గౌతం

వైసిపి నాయకులు లాజరు మృతి

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని మూల్పూరులో వైసిపి వాలంటీర్స్ విభాగం అధ్యక్షుడు పులివర్తి అశోక్ తండ్రి పులివర్తి లాజరు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి వైసిపి ఇన్‌ఛార్జి వరికోటి అశోక్ బాబు తనయుడు వరికోటి గౌతం పూలమాల వేసి నివాళులర్పించారు.

5న జడ్పీ ఉన్నత పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఈనెల 5న విద్యార్థుల, తల్లిదండ్రుల సమావేశానికి కలెక్టర్ వినోద్ కుమార్ ఇంకొల్లు రానున్నట్లు ఎంఇఒ ఎ శ్రీనివాసరావు తెలిపారు. పిటిఎం ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రుల సమావేశానికి హాజరవుతారని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను తహశీల్దారు ఎన్ఎస్‌వి శ్రీనివాసరావు, ఎంపిడిఒ జి శ్రీనివాసరావు పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్ఎం గోగినేని బాలకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ సుబ్బరామిరెడ్డి ఉన్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - పర్చూరు

వైసిపి ఇన్చార్జ్ గాదె మధుసూదనరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థి భాగం అధ్యక్షుడు కాటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో వైద్య కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో పంచగంటి మహేష్ యాదవ్, జంపాని వీరయ్య చౌదరి పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రౌడీషీటర్లు నేర ప్రవత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలోని పోలీసు అధికారులతో ఆయన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులు నేరప్రవత్తి విడనాడి సత్ప్రవర్తనతో సమాజంలో మెలగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్.బి., డిసిఆర్బి సిఐలు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లతో ఖాళీ టీచర్ల భర్తీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్స్, ఎస్‌జిటి పోస్టులను తాత్కాలికంగా అకడెమిక్ ఇన్‌స్ట్రక్టర్లతో భర్తీ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ మంగళవారం నాడు తెలిపారు. పాఠశాల రాష్ట్ర సంచాలకుల ఆదేశాల మేరకు, జిల్లాలోని వివిధ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లతో భర్తీ చేయనున్నట్లు డిఇఓ స్పష్టం చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ లోపు తమ దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖాధికారులకు సమర్పించాలని సూచించారు.